# బెంగళూరు పోలీసుల అదుపులో నటి హేమ

హైదరాబాద్,:బెంగళూరు రేవ్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ నటి హేమను బెంగళూరు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. సోమవారం నాలుగు గంటల సమయంలో హైదరాబాద్‌కు వచ్చిన బెంగళూరు సీసీబీ పోలీసులు హేమను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. అయితే హేమను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. మంగళవారం నాడు ఆమెను కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత నెల 20న బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్న సంగతి తెలిసిందే. అయితే.. అబ్బే తాను పాల్గొనలేదని, అదంతా ఫేక్ అని నానా రచ్చ చేసింది. ఆ తర్వాత ఫొటోలతో సహా పోలీసులు రిలీజ్ చేయడంతో కంగుతిన్న హేమ.. ఎట్టకేలకు ఒప్పేసుకుంది. ఈ క్రమంలోనే పార్టీకి హాజరైన అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయడం.. ఇందులో హేమతో పాటు మొత్తం 86 మందికి, అందులోనూ తెలుగు

వారందరికీ పాజిటివ్ వచ్చింది. అప్పుడిక రంగంలోకి దిగిన పోలీసులు పాజిటివ్ వచ్చిన వారందరికీ నోటీసులు ఇవ్వడం.. విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ సమయంలో తనకు వైరల్ ఫీవర్ వచ్చిందని.. విచారణకు హాజరుకాలేనని కొద్దిరోజులు సయం కావాలని హేమ అడిగింది. సమయం ఇచ్చినప్పటికీ విచారణకు రాకపోవడంతో బెంగళూరు నుంచి వచ్చి అదుపులోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# దిల్లీ మద్యం కుంభకోణంలో రూ.1,100 కోట్లు

దిల్లీ: దిల్లీ మద్యం కేసులో ఇప్పటివరకు రూ.1,100 కోట్ల నేరపూరిత ఆర్జనను గుర్తించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తాజాగా రౌజ్‌అవెన్యూ కోర్టులో దాఖలు చేసిన 177 పేజీల అనుబంధ ఛార్జిషీట్‌లో వెల్లడించింది. ఇందులో భారాస ఎమ్మెల్సీ కవితతోపాటు లావాదేవీల్లో పాలుపంచుకున్న చరణ్‌ప్రీత్‌సింగ్, ప్రిన్స్‌కుమార్, అర్వింద్‌సింగ్, దామోదర్ శర్మల పాత్రలను వివరించింది. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చగా కవితను 32వ నిందితురాలిగా చూపింది. ఇప్పటివరకు దర్యాప్తులో రూ.1,100 కోట్ల అక్రమార్జన కనిపించినా ప్రస్తుత ఛార్జిషీట్‌లో రూ.292.8 కోట్ల లావాదేవీల గురించి మాత్రమే పేర్కొంటున్నట్లు వెల్లడించింది. “కవిత దిల్లీ మద్యం విధాన రూపకల్పనకు సంబంధించిన కుట్రలో ప్రధాన పాత్ర పోషించారు. రూ.100 కోట్లను ముడుపుల రూపంలో ఆప్ నేతలకు చెల్లించారు. దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాలతో ఒప్పందం చేసుకొని పలువురు దళారులు, మధ్యవర్తుల ద్వారా సౌత్‌గ్రూప్ తరఫున వారికి ముడుపులు చెల్లించారు. దానిని తిరిగి రాబట్టుకోవడంలో భాగంగా ఇండోస్పిరిట్ సంస్థ ద్వారా లాభాల రూపంలో రూ.192.8 కోట్లు అక్రమంగా ఆర్జించారు. అది నిజాయతీగా వచ్చిన సొమ్ముగా చూపే ప్రయత్నం చేశారు” అని తెలిపింది. “ఇండోస్పిరిట్ సంస్థ నుంచి కవిత బంధువు మేకా శరణ్‌కు 2022 మార్చి నుంచి ఆగస్టు వరకు నిధులు అందిన విషయాన్ని ఆమెకు చూపి వివరణ కోరితే ఆ విషయం తనకు తెలియదని బదులిచ్చారు. శరణ్‌తో తనకు సంబంధం లేదని కవిత చెప్పినప్పటికీ దిల్లీ మద్యం కుంభకోణం వెలుగులోకి వచ్చిన 2022 జులై నుంచి అతనికి జీతాలు బంద్ అయ్యాయి” అని వివరించింది.

**జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు**

దిల్లీ మద్యం కేసులో అరెస్టై ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీని ఈడీ కేసులో జులై 3 వరకు, సీబీఐ కేసులో ఈనెల 7వరకు పొడిగిస్తూ ఇక్కడి రౌజ్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఉత్తర్వులు జారీచేశారు. ఆమె కస్టడీ సమయం ముగియడంతో సోమవారం ఉదయం ఈడీ కేసులో కోర్టు ముందు ప్రత్యక్షంగా హాజరుపరచగా న్యాయమూర్తి జులై 3వరకు కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. దాంతో ఆమెను తిరిగి జైలుకు తరలించారు. సీబీఐ కేసులో మధ్యాహ్నం 2 గంటల సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రవేశపెట్టడంతో న్యాయమూర్తి ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ఆ కేసులో జూన్ 7 వరకు కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. జూన్ 7న ఆమెపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలుచేయనున్న నేపథ్యంలో ఆరోజు వరకు కస్టడీ పొడిగించారు.

**ఇప్పటివరకు రూ.244 కోట్ల ఆస్తుల ఎటాచ్**

దిల్లీ మద్యం కేసులో ఇప్పటివరకు మూడు కేసుల్లో రూ.244 కోట్ల విలువైన ఆస్తులను ఎటాచ్ చేసినట్లు ఈడీ కోర్టుకు సమర్పించిన తాజా ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఇందులో సమీర్‌మహేంద్రు, ఇతరులకు చెందిన రూ.76.54 కోట్ల విలువైన 295 ఆస్తులు, మనీశ్ సిసోదియాకు చెందిన రూ.52.24 కోట్ల విలువైన 35 ఆస్తులు, అప్రూవర్లుగా మారిన శరత్‌చంద్రారెడ్డి, మాగుంట రాఘవ్‌లకు చెందిన రూ.115.06 కోట్ల విలువైన 17 ఆస్తులను జప్తు చేసినట్లు వెల్లడించింది. ఇందులో సమీర్‌మహేంద్రు, సిసోదియా ఆస్తుల ఎటాచ్‌మెంట్‌ను అడ్జుడికేటింగ్ అథారిటీ కూడా ఖరారు చేసినట్లు తెలిపింది. శరత్‌చంద్రారెడ్డి, రాఘవ్‌ల ఆస్తుల ఎటాచ్‌మెంట్ కేసును మాత్రం అథారిటీలో దాఖలు చేయాల్సి ఉన్నట్లు వెల్లడించింది.

## జడ్జీల ఫోన్‌ల ట్యాపింగ్‌పై సుమోటోగా విచారణ

హైదరాబాద్: భారాస ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులతో పాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్‌లనూ ట్యాప్ చేశారంటూ పత్రికల్లో ప్రచురితమైన కథనాలపై ఉన్నత న్యాయస్థానం స్పందించింది. ఈ కథనాలను పరిశీలించిన అనంతరం సుమోటో పిటిషన్‌గా స్వీకరించింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో రాజకీయ నాయకులతో పాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఎస్‌ఐబీ అదనపు ఎస్పీ(సస్పెండెడ్) భుజంగరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. ఎస్‌ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు సూచనలతో ఎస్‌ఐబీ అదనపు ఎస్పీగా పనిచేసిన తిరుపతన్న, డీఎస్పీ(సస్పెండెడ్) ప్రణీత్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ జి.రాధాకిషన్‌రావులు భారాస ప్రత్యర్థుల ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఉగ్రవాదుల ఆచూకీ నిమిత్తం వినియోగించే పరికరాల సాయంతో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో పాటు న్యాయమూర్తుల వ్యక్తిగత జీవితాల గురించి వివరాలు సేకరించినట్లు భుజంగరావు వెల్లడించారు. ఈ వివరాలు భుజంగరావు, ఇతర నిందితులు తమ వాంగ్మూలాల్లో పేర్కొన్నట్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. వీటిని పరిశీలించిన హైకోర్టు.. ఈ అంశాన్ని సుమోటో పిటిషన్‌గా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై మంగళవారం మధ్యాహ్నం విచారణ చేపట్టనుంది.

## తెలంగాణలో ప్రవేశించిన రుతుపవనాలు
### మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

**హైదరాబాద్:** తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. నాగర్‌కర్నూల్, గద్వాల్, నల్గొండలో ప్రవేశించడంతో పాటు రాష్ట్రంలో చురుగ్గా కదులుతున్నాయి. సాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణకు రుతుపవనాలు వస్తుంటాయి. ఈ ఏడాది వారం రోజుల ముందే వీటి ఆగమనం జరిగింది. ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉపరితల ఆవర్తనం కారణంగా సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుకురిసే అవకాశముందని చెప్పారు. మంగళవారం నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు రావచ్చని తెలిపారు. అలాగే దేశంలో నైరుతి రుతుప వనాలు చురుగ్గా కదులుతున్నాయి. నాలుగు రోజుల క్రితం మే 30న కేరళలోకి ప్రవేశించిన రుతుపవనాలు ఆదివారం కర్ణాటక మీదుగా ఏపీలోని రాయలసీమలోకి ప్రవేశించాయి. సోమవారం తెలంగాణను తాకాయి. ప్రస్తుతం తెలంగాణలో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ సారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణలో పలుచోట్లతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక మంగళవారం నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

# పేదలను విస్మరించిన బిఆర్ఎస్

**ఖమ్మం,:** పేదవారిని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి చేస్తే తాము దానిని నాశనం చేసాం అన్న విధంగా కెసిఆర్ తదితరులు మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లు వచ్చే పరిస్థితి లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా మని మంత్రి అన్నారు. ఆయన సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో పర్యటించిన సందర్భంగా ఈ విషయం తెలిపారు. రూ. 22.5 వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని

అన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తిచేస్తామన్నారు. గడచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కట్టినవి కూడా చేతికి ఇవ్వలేదని అన్నారు. అహంకారం, కల్లబొల్లి మాటలతో కాలాన్ని నెట్టుకొచ్చిందన్నారు. పేదలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి.. ప్రయోజనాలు కలిగించలేదని అన్నారు. పేదవారి ప్రభుత్వం వచ్చిన తరువాత రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని, అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, మీరిచ్చిన అవకాశంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని శ్రీనివాసరెడ్డి



అన్నారు. నేలకొండపల్లి మండలం, కొత్త కొత్తూరులో ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనాడు ఎన్నికల సభలో ప్రజలు అడిగిన కోరికలు నెరవేరుస్తానని మాటిచ్చానని, మీరు అడిగిన న్యాయమైన కోరికలు తీరుస్తానని మంత్రి పొంగులేటి అన్నారు. రాబోయే ఏడాది లోపే పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. రూ. ఇరవై రెండున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి ఇందిరమ్మ ఇళు ్ళ కట్టిస్తామన్నారు. ప్రధాన ప్రతి పక్షం కల్లబొల్లి మాటలు మాట్లాడితుందని ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు.

# దేశంలో విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్,: దేశంలోకి నైరుతి రుతుపవనాలు ముందే ప్రవేశించడంతోపాటు చాలా వేగంగా దేశం నలువైపులా విస్తరిస్తున్నాయి. వీటి ప్రభావం అప్పుడే తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురవడంతోపాటు....వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత నెల 30న కేరళను తాకిన రుతుపవనాలు... కర్ణాటక మీదుగా రాయలసీమలోకి ప్రవేశించాయి. ఈనెల 6న రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఆదివారం హైదరాబాద్ తోపాటు పలు జిల్లాల్లో వర్షం కురిసింది. కేరళ లోకి ముందగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు....కర్ణాటక మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. చాలా రోజుల తర్వాత జూన్ 1, 2 తేదీల్లోనే రుతుపనాలు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభించడానికి రుతుపవనాలు రాక ఎంతో ఆవశ్యకం. రాయలసీమ జిల్లాల్లోకి ప్రవేశించిన రుతుపవనాలు క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో ఏపీలోనూ పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. ఈనెల 6న రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రాయలసీమలోకి రుతుపవనాల రాకతో తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆదివారం మొత్తం మబ్బులు పట్టి చిరుజల్లులు కురిశాయి. హైదారాబాద్ లో అయితే భారీ వర్షమే కురిసింది. ల్గ÷రుతి రుతుపవనాల రాకను పురస్కరించుకుని తెలంగాణ జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అసిఫాబాద్(ంబరతౌజీశిజీట) జిల్లా వాంకిడిలో ఈదురుగాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. జగిత్యాల జిల్లా కోరుట్లలో పిడుగుపడి చెట్లు నేలకూలాయి. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ÷ాగల మూడురోజులపాటు తెలంగాణ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఉపరితల ఆవర్తన ప్రభావంతో నల్గొండ, ఖమ్మం,సూర్యాపేట, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డితోపాటు ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. యాద్రాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లిలో ఈదురుగాలులకు పశువుల కొట్టం రేకులు ఎగిరిపోయాయి.బీఎస్ తిమ్మాపురంలో ఫొటో స్టూడియో రేకులు పడిపోయి కంప్యూటర్లు, ప్రింటర్, ఫర్నీచర్ ధ్వంసమయ్యాయి. బాచుప్పలో కోళ్లఫాం కూలిపోయింది. మెదక్ జిల్లా వల్లంపట్లలో పిడుగు పాటుతో పాడిగేదె మృతిచెందింది. అలాగే అసిఫాబాద్ జిల్లాలోని గుండి పెద్దవాగులో వంతెన కొట్టుకుపోయింది. జన్నారంలో ఇంటి కప్పు లేచిపోగా...కిష్టంపేటలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. అలాగే పలుచోట్ల మేకలు పిడుగుపాటుకు చనిపోయాయి. హైదరాబాద్‌లోనూ పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ఆదివారం కేరళలోని మిగిలిన ప్రాంతాలకు విస్తరించడంతోపాటు తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాలకు, కర్ణాటక, ఏపీలోకి ప్రవేశించాయి. రతుపవనాల రాకతోనే తొలకరి జల్లులు కురిసి...రైతులు సాగుకు సిద్ధమవుతుంటారు. ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు దకిణ భారతదేంలో విస్తారంగా వర్షాలు కురిసేందుకు కారణమవుతాయి. వీటి రాకతో సకాలంలో వర్షాలు కురవడంతోపాటు.... నదులు, రిజర్వాయర్లు నిండిపోతాయి. అందుకే రైతులు నైరుతి రుతుపవనాల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుంటారు. సకాలంలో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తుండటంతో ఖరీఫ్ సాగుకు

సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విత్తన దుకాణాల వద్ద రద్దీ భారీగా పెరిగింది.

## ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తం
### పార్టీ కేడర్‌కు సిఎం రేవంత్ సూచన

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. లోక్‌సభ అభ్యర్థులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు.

కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎంల కౌంటింగ్ జరుగుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలి. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూడాలి. ప్రతి రౌండ్ కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఒక్కరి దగ్గరా 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి.

అభ్యర్థులందరూ వీటిపై అవగాహనతో ఉండాలని రేవంత్ సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ సచివాలయ ఎంట్రీ మార్పు

హైదరాబాద్,: తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ ద్వారాం మారనుంది. సీఎం కాన్వాయ్ ఎంట్రీ ప్రధాన ద్వారాన్ని మార్చబోతున్నారని తెలుస్తోంది. ఇకపై సచివాలయం వెస్ట్ గేట్ (పశ్చిమ) నుంచి కాన్వాయ్‌కు ఎంట్రీ ఉండనుందని తెలుస్తోంది.. ఈస్ట్ గేట్ నుంచి సీఎం కాన్వాయ్ బయటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఐఏఎస్, ఐపీఎస్.. ఇతర అధికారులు మాత్రం ఈస్ట్ గేటు నుంచి ఎంట్రీ ఉంటుందని తెలియవచ్చింది. తొలుత పీసీసీ అధ్యక్ష పదవి వచ్చాక వాస్తుకు తగినట్లుగా గాంధీ భవన్‌లో మార్పులు చేసిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పటికే తెలంగాణ గీతం, చిహ్నం.. తెలంగాణ తల్లి, టీఎస్ నుంచి టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. సీఎం చేస్తున్న ఈ మార్పులతో బీఆర్ఎస్ హయాంలో సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు చేసిన మార్పులను మళ్లీ తెలంగాణ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. సీఎం ఎవరైనా సరే ఇలా వాస్తు మార్పులు, చేర్పులు మామూలే. బీఆర్ఎస్ ఓటమి చవిచూసిన తర్వాత కూడా తెలంగాణ భవన్‌కు కేసీఆర్ మార్పులు చేసిన విషయం తెలిసిందే.

## ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియ

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది

ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. మంగళవారం వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో చరిత్రాత్మక ఎన్నికలు జరిగాయని రాజీవ్‌కుమార్ అన్నారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికీ మేం ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మహిళా ఓటర్లకు సెల్యూట్ చేశారు. దేశవ్యాప్తంగా 64.20 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు.



ముందే వచ్చిన నైరుతి
రాష్ట్ర వ్యవసాయానికి జీవరేఖ అయిన నైరుతి రుతుపవనాలు ఊహించిన దానికంటే ముందే ప్రవేశించాయి. సోమవారం దక్షిణ సరిహద్దు జిల్లాలైన గద్వాల, నాగర్‌కర్నూల్‌తోపాటు నల్గొండలో కొంత మేర విస్తరించినట్లు వాతావరణశాఖ



# ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.





**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూన్ 03**

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. డిచ్పల్లి మండలం నడిపల్లిలో గల సీఎంసీ కళాశాలలో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నామన్నారు. గత 2019 పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సైతం ఇక్కడే జరిగిందని అన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలైన ఓట్లను జగిత్యాలలో లెక్కించగా, ఈసారి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ను ఒకే చోట సీ.ఎం.సీలోనే నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు.

మంగళవారం ఉదయం 5.00 గంటలకు ఎన్నికల పరిశీలకుల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ విడత రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితాను అనుసరిస్తూ సిబ్బందిని కేటాయిస్తామని అన్నారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సిబ్బందిని అన్నివిధాలుగా సన్నద్ధం చేశామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఇప్పటికే పలు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించామని అన్నారు.

ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నియోజకవర్గ వివరాలను తెలిపేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని, ఎలాంటి పొరపాట్లు, గందరగోళానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 7 కౌంటింగ్ హాల్ లను ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం కూడా ప్రత్యేకంగా కౌంటింగ్ హాల్ నెలకొల్పామని తెలిపారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు కోసం 20 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేయగా, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల కౌంటింగ్ కోసం 18 చొప్పున టేబుళు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కై 10 టేబుళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుందని, మధ్యాహ్నం 3.00 గంటలకు కౌంటింగ్ పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని వివరించారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోల్ అయిన ఓట్లను రౌండ్ల వారీగా లెక్కించేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ, ఈవీఎం ఓట్ల కౌంటింగ్ కోసం 448 మందిని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం 70 మందిని కలుపుకుని మొత్తం 558 మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించామని వివరించారు. వీరిలో 180 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 190 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 188 మంది మైక్రో అబ్జర్వర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఈవీఎం ల ఓట్లను అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా, ఒక్కో రౌండ్ వారీగా లెక్కిస్తూ, ఫలితాలను వెల్లడిస్తామని, మొత్తం ఏడు అసెంబ్లీ

సెగ్మెంట్ల ఓట్లను కలుపుతూ పార్లమెంటు నియోజకవర్గం వారీగా కూడా ఫలితాలను ప్రకటిస్తామని అన్నారు. కాగా, అభ్యర్థులు, వారి తరపున ఏజెంట్లు ఉదయం ఆరు గంటలకే కౌంటింగ్ సెంటర్ వద్దకు రావాలని కలెక్టర్ సూచించారు. తాము జారీ చేసిన ఎంట్రీ పాసులతో పాటు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే, కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యాక ఏజెంట్ల మార్పునకు అవకాశం ఉండదని అన్నారు. పాసు కలిగి ఉన్న వారినే కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా తుది ఏర్పాట్లను పూర్తి చేశామని, సిబ్బందికి అల్పాహారం, భోజనాలను కూడా ఓట్ల లెక్కింపు కేంద్రంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ కౌంటింగ్ సిబ్బందికి హితవు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కౌంటింగ్ కేంద్రం చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ, అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు.



# బాధ్యతలు చేపట్టిన డీఎస్ఓ, సివిల్ సప్లై డీ.ఎం.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూన్ 03**

నిజామాబాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిగా సి.పద్మ, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ గా జి.రాజేందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ డీఎస్ఓ, డీఎంలుగా విధులు నిర్వర్తించిన చంద్రప్రకాష్, జగదీశ్ లపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసిన విషయం విదితమే. వీరి స్థానంలో డీఎస్ఓ గా హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటేషన్ పై డిప్యూటీ కమిషనర్ గా కొనసాగుతున్న సి.పద్మను నిజామాబాద్ ఇంచార్జ్ డీఎస్ఓ గా నియమించారు. అలాగే మేడ్చల్ జిల్లా సివిల్ సప్లైస్ డీ.ఎంగా కొనసాగుతున్న జి.రాజేందర్ ను నిజామాబాద్ ఇంచార్జ్ డీ.ఎంగా నియమించారు. ఈ మేరకు ఇరువురు అధికారులు మంగళవారం నిజామాబాద్ కు చేరుకొని బాధ్యతలు చేపట్టారు.

# నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర

**తేలనున్న ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు**

**ఇండియా కూటిమి బలం ఎంతో వెల్లడి**

**దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టు**



**న్యూఢిల్లీ:** నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర పడనుంది. అలాగే ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు తేలనున్నాయి. ఏ రాష్ట్రంలో ఎవరు బలంగా అవతరించారో కూడా తేలనుంది. ఇండియా కూటిమి బలం ఎంతో కూడా వెల్లడి కానుంది. అలాగే కాంగ్రెస్ అసలు బలం కూడా వెల్లడి కానుంది. కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రాముల్ ప్రచారాలు ఏ మేరకు సీట్లు సంపాదించి పెట్టాయన్నది చూడాలి.

దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టుసార్వత్రిక ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలావున్నా...మంగళవారం అసలు ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు ప్రజానాడిని పూర్తిస్థాయిలో పసిగట్టాయా లేదా అన్నది కూడా తేలనుంది.ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అన్ని సంస్థలు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఎ విజయం సాధిస్తుందని తేల్చి చెప్పాయి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న నినాదంతో 400 సీట్లు దాటి

గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం.. ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఓ రెండు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి, కూటమిగా 352 సీట్ల సంఖ్యను చేరుకోగా.. ఈసారి సగటున కూటమి 350 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ ఫలితాల సారాంశం. 2019తో పోల్చితే మిత్రపక్షాల సంఖ్యను పెంచుకున్నప్పటికీ వాటిలో కొన్ని ప్రధాన పార్టీలు బలహీనంగా ఉండడం వల్ల అనుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని అర్థమవుతోంది. ఫలితంగా 400 దాటాలన్న ఎన్డీయే కల నెరవేరేలా కనిపించడం లేదు. అయితే దక్షిణాదిలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ నుంచి బిజెపికి ఎక్కువ సీట్లు రావచ్చని అంచనా వేస్తున్నారు. నితీష్ కుమార్, ఓంప్రకాష్ రాజ్‌భర్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వంటి మిత్రపక్షాల నేతల ఈసారి ఎన్డీయేకు బలహీన మైన భాగస్వాములుగా మారారు. అన్నింటికి మించి ఎపిలో టిడిపి బలమైన నేస్తంగా అవతరిస్తోంది. తాజా అంచనలా ప్రకారం అక్కడ ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడమే గాకుండా బిజెపికి ఒకటి,రెండు పార్లమెంట్ సీట్లు వచ్చేలా ఉన్నాయి. అలాగే తెలంగాణలో కూడా గతంలో ఉన్న నాలుగు సీట్లు కనీసం 8కి చేరుకుంటాయని అంచనలు వేస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ప్రకారం దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమికి 140 నుంచి 162 సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనా వేసాయి. ఎన్డీయేకు వచ్చే 346 సీట్లలో బీజేపీకి 311 సీట్లు, మిగిలిన మిత్రపక్షాలకు 35 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన 2019 కంటే బీజేపీ సీట్ల సంఖ్య పెరగనుంది. ఇదికూడా దక్షిణాది నుంచే అని తెలుస్తోంది. ముఖ్యంగా బీహార్, మహారాష్ట్రల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలిందని స్పష్టమవుతోంది. ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం ఎన్డీయేలోకి తిరిగొచ్చిన చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ, జయంత్ చౌదరి సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌దళ్, అనుప్రియా పటేల్ సారథ్యంలోని అప్నాదళ్ (ఎస్) మినహా మిగిలిన బీజేపీ మిత్రపక్షాల పనితీరు ఈసారి బలహీనంగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షం ఏదైనా ప్రయోజనం కల్గిస్తుంది అంటే.. అది ఒక్క చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీయే అని సర్వే అంచనాలు చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఖాతా తెరుచుకునేలా కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లో తెలుగుదేశం 9, బీజేపీ 2, జనసేన 1 సీటు గెలుపొందుతాయని ఎగ్జిట్ పోల్ అంచనాలు చెబుతున్నాయి. ఈ విధంగా చూస్తే ఎన్డీయేకు మొత్తంగా 12 సీట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 13 సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లో దేశవ్యాప్తంగా ఎన్‌డీఏలోని ఏ భాగస్వామ్య పార్టీ అయినా బీజేపీ తర్వాత అత్యుత్తమ పనితీరు కనబరిచింది అంటే అది తెలుగుదేశం పార్టీయే. ఆ తర్వాతి స్థానంలో 7 సీట్లతో జేడీ(యూ), 4 సీట్లతో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నిలిచాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 311 సీట్లు గెలుచుకుంటూ తన పాత రికార్డును అధిగమిస్తుంటే.. మిత్రపక్షాలు ఆశించిన రీతిలో ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఒకవేళ బీహార్‌లో జేడీ(యూ), ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వంటి పార్టీలు బీజేపీ మాదిరిగా పనిచేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి. ఎన్డీయే ఇచ్చిన నినాదం నిజమై ఉండేది. ఏదేమైనా జూన్ 4న వెల్లడికానున్న అసలైన ఫలితాలతో ఈ మిత్రపక్షాల అసలు బలమెంత అన్నది తేలనుంది.బీహార్‌లో నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్), మహారాష్ట్రలో షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పనితీరు పేలవంగా ఉందని అంచనాలు చెబుతున్నాయి. తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ కూడా ఈసారి బలహీనంగా ఉందని తేలింది. అలాగే ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన కొడుకును గెలిపించడంలో సఫలీకృతం కావడం లేదని

అంచనాలు చెబుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 40 సీట్లకు గాను ఎన్డీయేకు 39 సీట్లు గెలుపొందింది. కానీ ఈసారి సీట్లు తగ్గుతున్నాయని వివిధ సర్వేలు చెబుతున్నాయి. సర్వే ప్రకారం కూటమి పొత్తుల్లో భాగంగా బీజేపీ పోటీ చేస్తున్న మొత్తం 17 స్థానాలు గెలుచుకుంటుందని, కానీ జేడీయూ పోటీ చేస్తున్న 17 సీట్లలో కేవలం 7 మాత్రమే గెలుపొందుతుందని తేలింది. అదే సమయంలో చిరాగ్ పాశ్వాన్ తన కోటాలోని 5 సీట్లలో 4 గెలుచుకుంటారని వెల్లడైంది.

# అభివృద్ధి ఎజెండా ముందుకు సాగాలి !

దేశంలో ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. కేంద్రంతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఎవరు అధికారంలోకి రాబోతున్నారో అంచనా వేశాయి. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఫలితాలు ఆదివారమే వెలవడ్డాయి. మొత్తంగా ఐదేళ్ల క్రతువు మంగళవారంతో ముగియనుంది. ఫలితాల అనంతరం కొత్త ప్రభుత్వాలు ఏర్పడడం, రాజీలు, బేరసారాలు యధావిధిగా సాగనున్నాయి. అయితే రాజకీయ పార్టీలకు గానీ అధికారం చేపట్టిన పార్టీలకు గానీ దేశం అభివృద్ధి విషయంలో నిర్దిష్ట లక్ష్యం లేకుండా పోతోంది. తాయిలాలు, ప్రకటనలు, పంపకాలు, హామీలతో ఐదేళ్ల కాలం గడిపేస్తున్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పార్టీలు, పాలకులు తమ మనుగడను సాగిస్తున్నారు. ఇది స్వాతంత్ర్యానంతరం వచ్చిన మార్పులు. దేశం ఎదుర్కొంటున్న అనేక అంశాలపై ఎప్పటినుంచో చర్చ జరుగుతూనే ఉంది. దేశంలో రాజకీయంగా విప్లవం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మేధావుల సైతం తమ గళం వినిపిస్తూనే ఉన్నారు. అనేక అంశాల్లో ప్రజలు లేదా మేధావుల చర్చలకు పాలకులు ప్రాధాన్యం ఇవ్వండ లేదు. ప్రశ్నించే వారిని చట్టం ముందు దోషిగా నిలబెడుతున్నారు. రకరకాల కేసులతో వేధిస్తున్నారు. అందుకే మూసపద్ధతిలో పాలనకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమయ్యింది. ప్రపంచంతో పోటీపడే తత్వం రావాలి. కొత్త ఆవిష్కరణలు రావాలి. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనలో అవకాశాలు పెరగాలి. ప్రజల్లో కులమత, వర్గవిభేదాలు సమసిపోవాలి. కుటాల కుంపట్లు రాజేసే పద్ధతిని పాలకులు వీడాలి. దేశంలో ఉన్న ప్రజలను కేవలం ఉన్నవారు, లేనివారుగా గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇవన్నీ కూడా ఆచరణ సాధ్యమయ్యేవే. కానీ పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం పెట్టిన పథకాలు తప్ప ప్రజలను ఉద్ధరించేందుకు ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదు. తెలంగాణలో అమలయిన రైతుబంధు పథకం గురించి గొప్పలు చెప్పిన కెసిఆర్..దీనివల్ల ఎన్ని వేలకోట్లు దుబారా అయ్యాయన్న విషయం గురించి కేసిఆర్ మాట్లాడడం లేదు. పెద్ద రైతులకు,పెత్తందార్లకు కూడా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్మును అప్పనంగా దానం చేసిన తీరు వల్ల రాష్ట్రం అప్పులకుప్పగా మారింది. దశాబ్ది ఉత్సవాల వేళ కేసిఆర్ తన అక్కసును వెళ్లగక్కారే తప్ప దీనికి సమాధానం ఇవ్వలేకపోయారు. అలాగే దళితబంధు ఎంతగా దుర్వినియోగం అయ్యిందో ప్రారంభంలోనే తేలింది. ఉచితంగా పదిలక్షల పందేరంగా కాకుండా దళితులకు ఉపాధి చూపాలి. వారికి విద్యావైద్యరంగాలను చేరువ చేయాలి. ఈ రెండు పథకాల వెనకా ఓట్ల లక్ష్యం ఉంది. దీన్ని కెసిఆర్ కాదనగలరా చెప్పాలి. ఎపిలో కూడా ఇలాంటి పథకాలు మరింత జోరుగా సాగాయి. ఎన్నికల్లో విజయం కోసం అంతుకుమించి అని చంద్రబాబు హామీలు గుప్పించాలరు. ఇవన్నీ ఇప్పుడు సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక రూపాయికి కిలోబియ్యం ఎంతగా దుర్వినియోగం అవుతున్నదో చెప్పాల్సిన పనిలేదు. దీనిపైనా చర్చించాలి. కిలోరూపాయి బియ్యం పథకం కొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్నారు. రూపాయి బియ్యం దుబారాపై చర్చించడం లేదు. దుబారా, ఓట్ల పథకాలపై ముందు దేశంలో చర్చ సాగాలి. వాటి మంచిచెడులపై ప్రజల్లో చర్చ పెట్టాలి. అప్పుడే నేతలు చెప్పే ప్రతి అంశానికి విలువ పెరుగుతుంది. ఇకపోతే ఎన్నికలే లక్ష్యంగా పదవి చేపట్టిన నాటినుంచి జగన్ బటన్ నొక్కుడులో బిజీగా ఉన్నారు. ప్రజలను ఆదుకోవడం వేరు..పంచడం వేరు అన్నది జగన్ గుర్తించడంలేదు. అయితే ఇవన్నీ జగన్‌కు తెలియకుండా చేస్తున్నారని మనం అనుకోవడానికి లేదు. ఆయన లక్ష్యం కూడా ఎన్నికలే కనుక పందేరాలు సాగించారు. ఇప్పుడు ప్రజలు వీటిపై చర్చ

చేయాల్సి ఉంది. ఎన్నికల ఫలితాలు వస్తున్న వేళ..ఇలాంటి దుబరాలను చర్చించి, ప్రజల తక్షణ అవసరాలను గుర్తించి పాలకులు తమ విధానాలు మార్చుకోవాలి. విద్య,వైద్య రంగాలను బలోపేతం చేయాలి. ఉపాధి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. సకాలంలో ధాన్యం కొనాలి. రైతులకు ప్రయోజనం కలిగించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ఉన్న వనరులను వినియో గించుకునే క్రమంలో అందుకు అసవరమైనా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఉచిత పథకాలను పక్కన పెట్టి మాట్లాడాలి. అందువల్ల కులాలు, మతాల జోలికి పోకుండా కేవలం వ్యక్తుల ఆర్థికస్థితిగుతులు, సామాజిక స్థితిగతులు ఆధారంగా అందరికీ న్యాయం జరిగేలా పథక రచన సాగాలి. నిజంగానే దేశంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. సార వంతమైన నేలలు ఉన్నాయి. సిరులు పండించే సత్తా ఉంది. అయినప్పటికీ ప్రజలకు వాటిని అందించ లేని దుస్థితిలో భారత దేశ పాలకులు ఉన్నారు. కావాల్సినంత నీరు, కరెంటు ఉన్నప్పటికీ ఇంకా వాటికి నోచుకోని గ్రామాలు, పట్టణాలు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఇంకా ప్రజలు నీరు, కరెంటు కోసం నిరీక్షించాల్సి వస్తోంది. దీనిపై ఎవరో ఒకరు నిలదీయాల్సిన అవసరముంది. అది రాజకీయ నాయకుల సమస్యకాదు. ప్రజల సమస్యగానే చూడాలి. ప్రజలు తమ దేశ వనరులను తమకు పంచాలన్న డిమాండ్‌తో ముందుకు సాగాలి. దేశంలో పాలనను వ్యక్తుల చుట్టూ కాకుండా వ్యవస్థీకృతం చేయాలి. చిన్నచిన్న దేశాలు ఎంతో అభివృద్ధి చెందాయి.




# ఆరు గ్రహాలు ఒకే తాటిపైకి..




ప్రభాస్ నటించిన 'కల్కి 2898' మూవీ, జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే 'మంత్ ఆఫ్ కల్కి' పేరుతో ప్రమోషన్స్ మొదలెట్టేసింది ఈ మూవీ టీమ్. ఇప్పటికే 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో విడుదల చేసిన షార్ట్ యానిమేటెడ్ వీడియోలు, 'కల్కి' సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. దీపికా పదుకొనే, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, బ్రహ్మానందం వంటి దిగ్గజాలు నటిస్తున్న 'కల్కి' సినిమాలో ఎన్టీఆర్, రాజమౌళి, రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్ గెస్ట్ రోల్‌లో కనిపిస్తారని ప్రచారం జరిగింది. అయితే దీనిపై ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటన చేయలేదు డైరెక్టర్ నాగ్ అశ్విన్.. అయితే అప్పుడెప్పుడో నాగ్ అశ్విన్, 'ప్రాజెక్ట్ %ఖ%' రిలీజ్ గురించి చేసిన ఓ కామెంట్, ఇప్పుడు నిజమైంది. 2022, ఆగస్టు 3న జరిగిన 'సీతారామం' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు డైరెక్టర్ నాగ్ అశ్విన్, హీరో ప్రభాస్. ఈ సందర్భంగా డైరెక్టర్ నాగ్ అశ్విన్‌కి 'ప్రాజెక్ట్ %ఖ%' రిలీజ్ ఎప్పుడు అనే ప్రశ్న అడిగింది యాంకర్ సుమ. దానికి నాగ్ అశ్విన్.. 'ప్రాజెక్ట్ %ఖ% ఎప్పుడు వస్తుందంటే నాలుగు గ్రహాలు, ఒకే తాటిపైకి వచ్చి గ్రహణం వచ్చినప్పుడు, అప్పుడు వస్తుంది.. అంటే చాలా టైమ్ పడుతుంది..' అంటూ చెప్పుకొచ్చాడు.. రెండేళ్ల కిందటి ఈ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కారణం యాదృచ్ఛికంగా జూన్ 27న సినిమా రిలీజ్ అవుతుంటే, జూన్ 3న ఏకంగా ఆరు గ్రహాలు ఒకే తాటిపైకి వచ్చి, అంతరిక్షంలో అద్భుతం జరగనుంది. సూర్య మండలంలోని గురుడు, శుక్రుడు, బుధుడు, అంగారకుడు, కుజుడు, నెప్ట్యూన్ ఒకే తాటి మీదకి వస్తాయని, వీటిల్లో కుజుడు, సూర్యుడికి అతి దగ్గరగా ప్రవేశిస్తాడని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోగ్రాఫిక్స్ తెలియచేసింది.


# రవీనా టాండన్‌పై ముస్లిం మహిళల దాడి



'కేజీఎఫ్' మూవీలో రమీకా సేన్ పాత్రలో కనిపించిన బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్‌పై దాడి జరిగింది. శనివారం రాత్రి కొంతమంది ముస్లిం మహిళలు, ఆమెపై దాడి చేశారు. అతివేగంగా కారు నడుపుతూ ఓ ముస్లిం మహిళ తీవ్రంగా గాయపడడానికి కారణం కావడం వల్లే ఈ దాడి జరిగినట్టు సమాచారం. మీడియా కథనాల ప్రకారం శనివారం రాత్రి రవీనా టాండన్ ప్రయాణిస్తున్న కారు, అతి వేగంగా వచ్చి ముంబైలోని కార్టర్ రోడ్డు సమీయంలో ముగ్గురు మహిళలని ఢీకొట్టింది. దీంతో కారు డ్రైవర్‌తో బాధిత మహిళలు గొడవపెట్టుకున్నారు. కారు డ్రైవర్ రాష్ డ్రైవింగ్‌ని సపోర్ట్ చేసిన రవీనా టాండన్, కారు దిగి ఆ మహిళలతో వాగ్వాదానికి దిగింది. ఆ సమయంలో ఫుల్లుగా తాగి ఉన్న రవీనా టాండన్ తమను బూతులు తిట్టిందని ఆ ముస్లిం మహిళలు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. రవీనా టాండన్ కారు ఢీకొనడంతో గాయపడిన వారిలో ఓ ముసలావిడ కూడా ఉందని సమాచారం. కొద్దిసేపటికి ఆ ముగ్గురు మహిళలు కలిసి, రవీనా టాండన్‌పై ఎదురుదాడికి దిగారు. దీంతో రవీనా, 'ప్లీజ్ నన్ను కొట్టొద్దు' అంటూ వేడుకోవడం సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. రవీనా టాండన్ కారు ఢీనడంతో ఓ మహిళకు ముక్కు దగ్గర తీవ్ర గాయమై రక్తం కూడా కారింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తెలుగులో ఆడపాదడపా సినిమాల్లో నటించిన రవీనా టాండన్, హిందీలో మాత్రం చాలా సినిమాల్లో నటించింది. తెలుగులో అక్కినేని నాగేశ్వరరావు, వినోద్ కుమార్ ముఖ్య పాత్రల్లో నటించిన 'రథ సారథి' సినిమాలో తొలిసారి నటించింది రవీనా టాండన్. ఆ తర్వాత బాలకృష్ణ, రమ్యకృష్ణలతో కలిసి 'బంగారు బుల్లోడు' సినిమా చేసింది. నాగార్జునతో కలిసి 'ఆకాశవీధిలో' సినిమాలో నటించిన రవీనా, మోహన్‌బాబుతో 'పాండవులు పాండవులు తుమ్మెద' సినిమాలో కనిపించింది. ఆ తర్వాత 'కేజీఎఫ్: ఛాప్టర్ 2' సినిమాలో నటించిన రవీనా టాండన్, 2024లో



# కమల్ లాంటి యాక్టర్ ప్రపంచంలోనే లేరు




డైరెక్టర్ శంకర్, హీరో కమల్ హాసన్, కాంబినేషన్ లో భారీ బడ్జెట్ చిత్రంగా 'భారతీయుడు 2' విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా జూలై 12న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో భారీగా ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. శనివారం నాడు చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ శంకర్ మాట్లాడుతూ.. ఈ రోజే సినిమా ఫైనల్ మిక్సింగ్ ను విన్నాను. అనిరుధ్ మ్యాజిక్ ను అద్భుతంగా చేశాడు. సంతో సినిమాకు సరికొత్త ఎనర్జీ వచ్చింది. ప్రేక్షకులకు కూడా సినిమా చూశాక అదే ఎనర్జీ వస్తుందని తెలిపారు. ఇండియన్ టైంలోనే కమల్ హాసన్ సీక్వెల్ తీద్దామని అడిగారని., కాకపోతే అప్పుడు నా వద్ద సరైన కథ లేదని చెప్పినట్లు తెలిపారు. చాలా ఏళ్లకు పేపర్స్ లో లంచం వల్ల జరిగే ఘోరాలు, అన్యాయాలు చూసి కథ ఇలా రాద్దామా..? అలా రాద్దామా..? అని అనుకున్నానని.. అయితే అప్పుడు నేను, కమల్ హాసన్ వేర్వేరు ప్రాజెక్టుల్లో ఉండటంతో కుదర్లేదని తెలిపాడు. రోబో 2.%ం% తరువాత ఈ కథ రాసుకున్నానని., అలా ఇండియన్ 2 మొదలైనాట్లు తెలిపారు. మొదటి రోజు షూటింగ్‌లో ఇండియన్ 2 గెటప్‌లో కమల్ హాసన్ చూసి అంతా షాక్ అయ్యామని ఆయన.. 28 ఏళ్ల క్రితం ఎలా అనిపించిందో.. అప్పుడు కూడా అలాంటి ఫీలింగ్ కలిగిందని తెలిపాడు. ఇండియన్ తాత మంచి వాళ్లకు మంచివాడు.. చెడ్డవాళ్లకు చెడ్డవాడు. ఇలాంటి పాత్రను చేయడం మామూలు విషయం కాదని తెలిపారు.ఇక కమలాసన్ 360 డిగ్రీ కంటే ఒక డిగ్రీ ఎక్కువగా నటించే సత్తా ఉన్న నటుడని, 70 రోజుల పాటు మేకప్ తో ఆయన నటించారని చెప్పుకొచ్చారు. ఆయనలాంటి యాక్టర్ ఈ ప్రపంచంలోనే లేరని శంకర్ తెలిపారు. ఆయనతో ఇండియన్ 2, ఇండియన్ 3 చేయడం చాలా ఆనందంగా ఉంది. నిజానికి ఈ ఇండియన్ 2 వేరే నిర్మాతతో సినిమా చేయాలి. అయితే లైకా నుంచి సుభాస్కరన్ ఫోన్ చేసి 'నేను నిర్మిస్తాను.. నాకు ఇండియన్ సినిమా అంటే చాలా ఇష్టం. నేనే నిర్మిస్తాను' అన్నట్లు తెలిపారు. ఇక చివరగా ఇండియన్ ఎంత పెద్ద హిట్ అయిందో ఇండియన్ 2 అంత కంటే పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నట్లు ఆయన అన్నారు.

# సూర్య మూవీలో పూజ హెగ్డే..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో ఎంతో బిజీ గా వున్నారు.ప్రస్తుతం సూర్య నటిస్తున్న లేటెస్ట్ 'కంగువ'.కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శివ తెరకెక్కిస్తున్న ఈ సినిమాను స్టూడియో గ్రీన్ అండ్ యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై జ్ఞానవేల్ రాజా , వంశికృష్ణ రెడ్డి మరియు ప్రమోద్ ఉప్పలపాటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సూర్య సరసన బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని హీరోయిన్ గా నటిస్తుంది.అలాగే యానిమల్ మూవీ ఫేమ్ బాబీ డియోల్ ఈ సినిమాలో విలన్ గా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే సూర్య నటిస్తున్న మరో మూవీ ' సూర్య 44 '..ఈ సినిమాను కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ జిగర్ తండా డబల్ ఎక్స్ ఫేమ్ కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నారు.ఈ సినిమాలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.తాజాగా ఈ సినిమా కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు.ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ పూజ హెగ్డే హీరోయిన్ గా నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.తాజాగా పూజ హెగ్డేకు వెల్కమ్ చెబుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు.ఈ పోస్టర్ బాగా వైరల్ అవుతుంది.ఇదిలా ఉంటే ఈ సినిమా షూటింగ్ జూన్ నుండి ప్రారంభం కానున్నట్లు సమాచారం.

# మెర్సిడెస్ బెంజ్ కార్ బహుకరణ

సభ్యులు, కుటుంబ సభ్యులు, అతిధులు అధిక సంఖ్యలో మహిళలు ఈ బంపర్ తంబోలాలో పాల్గొన్నారు. ఈ బంపర్ తంబోలాలో గెలిచినా వారికి 5 రౌండ్స్ ఐదు కార్లు ఆల్టో, సెలెరియో, టాటా టియాగో, టొయోట గ్లాంజా, బంపర్ ప్రైజ్ మెర్స్ను బెంజ్ ఎ క్లాస్ లను అందజేశారు. బెంజ్ గెలిచిన విన్నర్స్ సత్నం కౌర్, డి. సాయికిరణ్. బంపర్ తంబోలా విన్నర్స్ కు %ఖీచీజజ% సెక్రటరీ ముళ్ళపూడి మోహన్, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగ రావు, నందమూరి వసుంధర గారి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో %ఖీచీజజ% సభ్యులు కాజా సూర్యనారాయణ, శైలజ జుజాల, బాలరాజు, గోపాల రావు, ఏడిద రాజా, మోహన్ వడ్లపట్ల, సామ ఇంద్రపాల్ రెడ్డి, తంబోలా కమిటీ సభ్యులు స్వరూప, చేతనా, రోహిణి, శైలజ, హకీమ్ మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్ గా నవనామి %-% మెగాలియో, డి ఎస్ ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్, సన్ షైన్ డెవలపర్స్, మెర్సిడీస్ బెంజ్ సిల్వర్ స్టార్, శ్రీ మిత్ర టౌన్షిప్స్, కిమ్స్ హాస్పిటల్స్, ప్రజ్ఞ హాస్పిటల్స్, ఎన్ఎస్ఎల్ ఇన్ఫ్రాటెక్, హర్ష ఆటో, మందిర్, ప్రకృతి ఎవెన్యూస్ %ం% వంశీరాం బిల్డర్స్ వ్యవహరించారు. ఈ క్రయక్రమంలో భాగంగా సెక్రటరీ ముళ్లపూడి మోహన్ గారు మాట్లాడుతూ.. గతంలో కూడా తాము ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేశామని., అప్పుడున్న కమిటీ ప్రస్తుత కమిటీ సపోర్ట్ ద్వారానే ఇది అంతా జరుగుతోందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మెంబెర్స్ కు రిలాక్సేషన్ లభిస్తుందని., ఇంకా ముందుముందు కూడా ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ %ఖీచీజజ% ని ఇండియా లోనే నెంబర్ వన్ క్లబ్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. కమిటీ సభ్యుల సహారంతో మరిన్ని మంచి కార్యక్రమాలు అందిస్తామని., ఈ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి అలాగే స్పాన్సర్ చేసిన స్పాన్సర్స్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పిలవగానే వచ్చి సపోర్ట్ చేసిన నందమూరి వసుంధరకు నా తరపున మా కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# రాజమౌళిని డిసప్పాయింట్ చేసిన 'కలర్ ఫోటో' సినిమా

ఆర్టిస్టుగా సుపరిచితమైన సుహాస్.. ఈ సినిమతో హీరోగా మారి తొలి ప్రయత్నంలోనే బంపర్ హిట్టు కొట్టాడు. ఈ సినిమాలో సుహాస్ యాక్టింగ్ కు ఫిదా అవని ప్రేక్షకుడు లేదు. ఒక్క సుహాస్ అనే కాదు, హీరోయిన్ చాందినీ, సునీల్, వైవా హర్ష ఇలా ప్రతీ ఒక్కరు ది బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఐఎమ్‌బీడీ సైతం ఈ సినిమాకు 8.2 రేటింగ్ ఇచ్చిందంటే.. ఏ రేంజ్ సినిమానో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికీ సుహాస్ కెరీర్ లో ది బెస్ట్ సినిమాల లిస్ట్ లో ఇది తొలి స్థానంలో ఉంటుంది.

ఏంటి రాజమౌళికి కలర్ ఫోటో సినిమా నచ్చలేదా.. అదేంటి నేషనల్ అవార్డు సినిమా, అందరు మెచ్చిన సినిమా.. జక్కన్నకు ఎందుకు నచ్చలేదు అనుకుంటున్నారా..? అవును రాజమౌళికి కలర్ ఫోటో సినిమా నచ్చలేదట. ఈ విషయాన్ని స్వయంగా ఈ సినిమా దర్శకుడు సందీప్ రాజ్ చెప్పాడు. నేషనల్ అవార్డు వచ్చిన నెక్స్ట డేనే రాజమౌళి గారు ఫోన్ చేసి తన ఆఫీస్ కు రమ్మని పిలిచాడట. పిలిచి తనకు సినిమా నచ్చలేదని చెప్పాడట. దాంతో సందీప్ షాక్ అయ్యాడట. అయితే నచ్చనిది సినిమా కాదని ఎండింగ్ పార్ట్ మాత్రమే అని చెప్పాడట. కలర్ ఫోటో సినిమాను చాలా కన్విక్షన్ గా తీశావు. హీరో క్యారెక్టర్ కు తను కూడా కనెక్ట్ అయ్యాయనని చెప్పాడట. అయితే ఎండింగ్ లో హీరో చనిపోవడం అనేది తనకు నచ్చలేదని చెప్పాడట. నెక్స్ట సినిమా నుంచి గుర్తు పెట్టుకో.. ఒక చావుతో సినిమా కథ మొదలవ్వాలి కానీ.. ఎండ్ అవకూడదని చెప్పాడట. హీరో డెత్ ఎప్పుడూ.. ఇంకోచోట మంచి జరిగితేనే చచ్చి పోవాలి అని చెప్పాడట. అలా ఆ రోజు రాజమౌళి చెప్పిన మాటలు తనకు ఒక భగవద్గీతలా అనిపించాయని సందీప్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. నాలుగేళ్ల కిందట కరోనా కమ్మేసిన వేళ.. నేరుగా ఓటీటీలో రిలీజైన కలర్ ఫోటో సినిమా సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. సుహాస్ హీరోగా, సందీప్ రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ట్రాజెడీ లవ్ స్టోరీ ఒక్క తెలుగు ఆడియెన్స్ నే కాదు.. యావత్ ఇండియా సినీ ప్రియులు మెచ్చిన సినిమాగా నిలిచింది. అప్పటివరకు క్యారెక్టర్




# మ్యూజిక్ మాస్ట్రో కు స్పెషల్ బర్త్ డే విషెస్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ గా వున్నారు.ప్రస్తుతం ధనుష్ తెలుగులో స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'కుబేర'మూవీలో నటిస్తున్నాడు.ఈ సినిమాలో ధనుష్ డిఫరెంట్ పాత్రలో నటిస్తున్నాడు.అలాగే ఈ సినిమాలో అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నాడు.ఇదిలా ఉంటే హీరో ధనుష్ ప్రముఖ సంగీత దర్శకుడు ఇండియన్ మ్యూజిక్ మాస్ట్రో అయిన ఇళయరాజా బయోపిక్ లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ బయోపిక్ మూవీని గతంలో ధనుష్ తో 'కెప్టెన్ మిల్లర్' వంటి యాక్షన్ మూవీని తెరకెక్కించిన దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది గ్రాండ్ గా మొదలు పెట్టి వచ్చే ఏడాది థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే నేడు ఇళయరాజా పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఇండియన్ మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజాకు బర్త్ డే విషెస్ తెలుపుతూ ఈ సినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇళయరాజా తన ట్రూప్‌తో కలిసి పాట పాడుతున్నట్లుగా మేకర్స్ ఈ పోస్టర్‌లో చూపించారు.ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది.త్వరలోనే ఈ బయోపిక్ గురించి మరిన్ని వివరాలు వెల్లడించనున్నట్లు మేకర్స్ తెలిపారు.